క్లుప్తంగా

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ


దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఓ దీపక్‌ఆనంద్

జూలూరుపాడు: ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ అవుతుందని జూలూరుపాడు ఏఓ దీపక్‌ఆనంద్ తెలిపారు. రుణమాఫీ కాని రైతులు మండలంలోని పడమటనర్సాపురం రైతువేదికలో బుధవారం దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ వరకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబర్, భూమి వివరాలతో దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్ చేస్తామని తెలిపారు. పూర్తి వివరాలు లేని కారణంగా కొందరికి రుణమాఫీ జరగలేదని, వీరందరి వివరాలు పరిశీలించాక ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఏఈఓలు బి.గోపీకృష్ణ, లావణ్య, భాను, గౌస్ పాల్గొన్నారు.

హెచ్‌డీఎఫ్‌సీలో కాంట్రాక్ట్ కార్మికులకు ఖాతాలు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలోని కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల బీమా వర్తించేలా యాజమాన్యం ఇటీవల హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నేపథ్యాన కొత్తగూడెం ఏరియా పరిధి జీకే ఓసీలోని కాంట్రాక్ట్ కార్మికులకు బుధవారం హెచ్‌డీఎఫ్‌సీలో శాలరీ అకౌంట్లు తీయించారు. జీకేఓసీ గని మేనేజర్ మురళి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ ఎం.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యాన ఈ ప్రక్రియ చేపట్టగా కార్మికులంతా ఖాతాలు తీసుకోవాలని సూచించారు. అదనంగా ఎలాంటి నగదు చెల్లించకుండా బీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ విభాగం ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

యాత్రికులకు సన్మానం

టేకులపల్లి: మండల కేంద్రానికి చెందిన షేక్ ఖాజా, మహ్మద్ ఫారూఖ్, ఫారూఖ్ సతీమణి ఈ నెల 22న ఉమ్రా యాత్రకు బయలుదేరి వెళ్లనుండగా బుధవారం వారిని ఉమర్ బిన్ ఖతాబ్ బైతుల్లా మసీదులో సన్మానించారు. వారికి అవసరమైన దుస్తులు, వస్తువులు అందచేశారు. ఇనాయతుల్లా, షేక్ అహ్మద్ మౌలానా, హఫీజ్, అజీమ్, హనీఫ్, ఎండీ సుభాన్‌అలీ, ఎండీ హాజీ, రఫీ, అమోర్, నయీమ్, అబ్దుల్ నబీ పాల్గొన్నారు.

దోమలను నియంత్రించాలని వినతి

పాల్వంచరూరల్: మున్సిపాలిటీ వార్డుల్లో దోమల బెడద అధికమై ప్రజలు అనారోగ్యం బారినపడుతున్నారని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి మాలోతు ప్రశాంత్ బుధవారం మున్సిపల్ మేనేజర్ సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు, నందిగం వెంకటరమణ, హతిరామ్, దొడ్డ రాంబాబు, విజయ్, పాషా, మౌనిక, పద్మ, నరేందర్, కవిత, రజియా పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన

ఇల్లెందు: చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళ్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆరోపిస్తూ ఇల్లెందులో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈసం వెంకటమ్మ, కల్లెపల్లి మరియ, నబీ, తాళ్లూరి కృష్ణ, ఆలేటి సంధ్య, వనజ, దయావతి, కుమారి, దేవేంద్ర, సరళ, శ్రీలత, శోభ, అంజమ్మ, రూతు, రాధ, అరుణ, దేవమణి, కరుణ, లక్ష్మీబాయి పాల్గొన్నారు.

కాకర్లలో డెంగీ కేసు

జూలూరుపాడు: మండలంలోని కాకర్ల గ్రామంలో బుధవారం డెంగీ కేసు నమోదైనట్లు జూలూరుపాడు పీహెచ్‌సీ వైద్యులు వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామానికి చెందిన భువన జ్వరంతో బాధపడుతుండగా ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించగా డెంగీగా నిర్ధారణ అయినట్లు చెప్పారు. ఇప్పటి వరకు జూలూరుపాడు మండలంలో మూడు డెంగీ కేసులు నమోదైనట్లు ఆయన వెల్లడించారు.

జీఎంకు వినతి

ఇల్లెందు: కోయగూడెం కోల్ ట్రాన్స్‌పోర్ట్ సంఘం అధ్యక్షుడు వరద రామచంద్రయ్య ఆధ్వర్యంలో బుధవారం ఇల్లెందు ఏరియా జీఎం జాన్‌ఆనంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆనాటి లక్ష్మయ్య, ముత్యాల వీరన్న, మౌలానా, వెంకటేశ్, జెమిని, నల్ల శ్రీను, రాములు, దుద్దు, షానవ్వాస్ ఉన్నారు.

నేడు సమావేశం

కొత్తగూడెంఅర్బన్: జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న మండల స్థాయి, జోనల్ స్థాయి క్రీడల నిర్వహణ సమావేశం గురువారం కొత్తగూడెం సింగరేణి పాఠశాలలో జరగనున్నదని ఎంఈఓ బి.జుంకీలాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సుజాతనగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం మండలాల ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు హాజరు కావాలని పేర్కొన్నారు.

మాఫీ కథ.. రైతుకు వ్యథ..

- రుణమాఫీ కోసం అన్నదాతల వెతలు
- వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద బారులు
- సర్కారు ఆంక్షలతో నీరసించిన హలధారి


వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద బారులుదీరిన రైతులు

ఇల్లెందురూరల్: రైతుకు రుణమాఫీ రంది పట్టుకుంది. అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేస్తామని ప్రభుత్వం ప్రకటించడంలో సంబరపడిన అన్నదాతకు ఆ ఆనందం ఎంతసేపు నిలువలేదు. జాబితాలో తమ పేరు లేకపోవడంతో వ్యవసాయశాఖ కార్యాలయానికి పరుగులు తీస్తుండగా అక్కడ ఆంక్షలు తెలుసుకొని నీరసించిపోయారు. మాఫీ కోసం మళ్లీ దరఖాస్తు చేసుకున్నా ఫలితం ఉంటుందో.. లేదో.. అన్న అనుమానం రైతుల నుంచి వ్యక్తమవుతోంది. సందేహాల నడుమ ఆందోళనతోనే మాఫీ కోసం రైతులు దరఖాస్తు చేసుకుంటున్నారు.

3,567 మందికి మాఫీ

మండలంలో పట్టదారు పాస్‌పుస్తకాలు, ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు కలిగి ఉన్న రైతులు అధికారిక గణాంకాల ప్రకారం 10,422 మంది ఉన్నారు. వీరంతా వివిధ బ్యాంకుల్లో రుణాలు తీసుకొని వ్యవసాయ పెట్టుబడికి వినియోగించుకుంటున్నారు. 2023 ఎన్నికల సమయాన కాంగ్రెస్ ప్రకటించిన విధంగా 2018 డిసెంబర్ నుంచి 2023 డిసెంబర్ 9 వరకు రుణాలు తీసుకున్న రైతులకు మాఫీ చేస్తామని ప్రకటించి ప్రక్రియ ప్రారంభించింది. అయితే, మూడు విడతల్లో ఇల్లెందు మండలం నుంచి 3,567 మందికే మాఫీ అయింది.

రేషన్‌కార్డు ప్రాతిపదికపై ఆందోళన

గత ప్రభుత్వ హయాంలో నూతనంగా రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించడంతోపాటు దరఖాస్తులు స్వీకరించింది. ఆ సమయంలో కొత్తగా పెళ్లయిన వారు, పెద్ద కుటుంబాలు వేర్వేరుగా రేషన్‌కార్డులు పొందడం కోసం పాత కార్డుల పేర్లు తొలగించుకున్నారు. ఆ తరువాత రేషన్‌కార్డుల జారీ జరగకపోవడంతో ఎదురుచూపులే మిగిలాయి. ఇంతలోనే ప్రస్తుత ప్రభుత్వం రుణమాఫీని కుటుంబ ప్రాతిపదికన తీసుకొని మూడు విడతల్లో రుణమాఫీ అమలు చేసింది. అయితే తమకు రేషన్‌కార్డులు లేకపోవడం వల్లే రుణమాఫీ అమలు కాలేదని కొంత మంది ఆందోళన చెందుతుండగా ఇంకా మరి కొన్ని కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది.

కొర్రీలపై అసహనం

ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీని కుటుంబానికి ఒకరికి చొప్పున చేస్తామని ప్రకటించడం, అదనంగా ఉన్న సొమ్మును వడ్డీతో సహా చెల్లిస్తేనే రుణమాఫీ అమలవుతుందని వెల్లడించింది. ఈ నిబంధనపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెట్టుబడి సాయంగా రైతుభరోసా ఇవ్వని ప్రభుత్వం అప్పును వడ్డీతో సహా చెల్లించమనడం చసరికాదని మండిపడుతున్నారు.

రెండు రోజుల్లో 193 దరఖాస్తులు

ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ మూడు విడతల్లోనూ పేర్లు రాని రైతులు వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద బారులుదీరుతున్నారు. రూ.2 లక్షలకు పైగా బకాయి ఉన్న రైతులు రూ.2 లక్షలకు పైగా ఉన్న బకాయి చెల్లిస్తే రుణమాఫీ వర్తిస్తుందని అధికారులు సూచిస్తున్నారు. దీంతో అప్పు, వడ్డీ వివరాల కోసం బ్యాంకులను ఆశ్రయిస్తున్నారు. వీరుపోను పట్టాదారు పాస్‌పుస్తకాలు లేని రైతులు, రేషన్‌కార్డుల్లో పేర్లు లేని రైతులు, వివరాలు తప్పుగా నమోదైన వారు రెండు రోజుల్లో 193 మంది దరఖాస్తులు ఇచ్చారు.

బకాయి చెల్లించాలనడం అన్యాయం



మాది మధ్యతరగతి కుటుంబం. మా అమ్మతోపాటు మా కుటుంబం వివరాలు ఒకే రేషన్‌కార్డులో నమోదయ్యాయి. గతంలో రూ.3,17,460 రుణం తీసుకున్నాం. ఇప్పుడు రూ.1,17,460 చెల్లిస్తేనే రూ.2 లక్షలు మాఫీ వర్తిస్తుందంటున్నారు. అంత డబ్బు ఎలా చెల్లించాలి. ఇలా కొర్రీ పెట్టడం అన్యాయం.

–పాయం రామారావు, రైతు, కట్టుగూడెం

అప్పు కోసం ఎక్కడికి పోవాలి



పోడు భూమి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. మాది పేద కుటుంబం. ఇంట్లో ముగ్గురి పేరిట మొత్తంగా రూ.4.50 లక్షలు రుణం తీసుకున్నాం. రూ.2.50 చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందంటున్నారు. ఇప్పటికే రైతుభరోసా రాక అందినకాడ అప్పు చేశాం. ఈ అప్పు కోసం ఏం చేయాలో తెలియడం లేదు.

–అరెం అరుణ, రైతు, ఒడ్డుగూడెం

వెంకటేశ్వర్లు ఆశయ సాధనకు కృషి


పాల్వంచ: నివాళులర్పిస్తున్న నాయకులు

పాల్వంచ: ప్రజా సమస్యల పక్షాన అలుపెరగని పోరాటం చేసిన సిద్ధి వెంకటేశ్వర్లు ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో సిద్ధి వెంకటేశ్వర్లు రెండో వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరాటి ప్రసాద్, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, పద్మజ, గుండాల నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నరహరి నాగేశ్వరరావు, ఉపేంద్రాచారి, చేరాలు, రామారావు, సత్యనారాయణ, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లిలో..

టేకులపల్లి: సీపీఐ నేత సిద్ధి వెంకటేశ్వర్లు ఆశయ సాధనకు ఉద్యమించాలని ఆ పార్టీ జిల్లా నేత గుగులోత్ రాంచందర్‌నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ కార్యాలయంలో వెంకటేశ్వర్లు ద్వితీయ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బానోత్ వీరన్న, రవీందర్, సతీశ్, శ్యామ్, యువరాజు, సోనీ తదితరులు పాల్గొన్నారు.

సీట్లు పెంచాలి

సింగరేణి(కొత్తగూడెం): పెద్దపల్లి జిల్లా రామగుండంలోని సింగరేణి మెడికల్ కళాశాలలో సంస్థ పరిధిలోని ఉద్యోగుల పిల్లలకు సీట్లు పెంచాలని ఐఎన్‌టీయూసీ నాయకుడు పీతాంబరం కోరారు. కళాశాల ఏర్పాటు కోసం సంస్థ స్థలంతో పాటు నిధులు కేటాయించినందున ఉద్యోగుల పిల్లలకు ఏడు సీట్లు కాకుండా మెరిట్ అభ్యర్థులందరికీ సీట్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ విషయమై కోల్‌బెల్ట్ ప్రాంత మంత్రులు, ఎమ్మెల్యేలు, సింగరేణి సంస్థ ఉన్నతాధికారులు స్పందించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

పరామర్శ

సుజాతనగర్: మండలంలోని సుజాతనగర్, సీతంపేటబంజర, బేతంపూడి, రాఘవాపురం గ్రామాల్లో పలు కుటుంబాలను బీఆర్‌ఎస్ నాయకుడు వనమా రాఘవేంద్రరావు బుధవారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారితో పాటు మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించి మాట్లాడారు. కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, నాయకులు అన్వర్‌పాషా, జక్కుల సురేందర్, బత్తుల వీరయ్య, చల్లి రవి, గాజుల కృష్ణ, కత్తి బాలకృష్ణ, మామిడాల సాంబశివరావు, మాచిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాల కోసం వినతి

జూలూరుపాడు: జూలూరుపాడు మాజీ సర్పంచ్ గుండెపిన్ని విజయను బుధవారం మల్టీపర్పస్ వర్కర్లు కలిసి తమ సమస్యలు వివరించారు. రెండు నెలలుగా వేతనాలు రాక అవస్థలు పడుతున్నామని, పెండింగ్ వేతనాలు చెల్లించేవిధంగా చూడాలని మాజీ సర్పంచ్‌ను మల్టీపర్పస్ వర్కర్లు కోరారు. ఎస్కే గౌస్ బాబా, ముదిగొండ వంశీ, మైపు నాగులు, నాగస్వామి, కంచిపోగు వెంకటేశ్వర్లు, బుడిపూడి మణెమ్మ, రాయపుడి వెంకటరమణ, కాశిమల్ల కన్నమ్మ పాల్గొన్నారు

ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

సింగరేణి(కొత్తగూడెం): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌తో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి వీరభద్రం డిమాండ్ చేశారు. రామవరంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బకాయిలు విడుదల చేయడమే కాకుండా హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. నాయకులు రాంచరణ్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సేవలు మరువలేనివి

కొత్తగూడెంఅర్బన్: న్యాయవాది యాదగిరి సేవలు మరువలేనివని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు. కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఇల్లెందు న్యాయవాది యాదగిరి సంతాప సభ నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో తోట మల్లేశ్వరరావు, రవిచంద్ర, దూదిపాల రవికుమార్, కటికం పుల్లయ్య పాల్గొన్నారు.

ఇల్లెందు ఏడీఏగా లాల్‌చంద్

ఇల్లెందురూరల్: ఇల్లెందు ఏడీఏగా లాల్‌చంద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇల్లెందులో ఏడీఏగా పనిచేసిన వాసవీరాణి ఖమ్మం ఏడీఏ (టెక్నికల్)గా బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో కొత్తగూడెం ఏడీఏ (టెక్నికల్)గా పనిచేస్తున్న లాల్‌చంద్ బదిలీపై వచ్చారు. ఆయన్ను డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, రైతునేత పులిగళ్ల మాధవరావు, బదిలీ అయిన ఏడీఏ వాసవీరాణి, ఏఓ సతీశ్, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.


లాల్‌చంద్‌కు శుభాకాంక్షలు చెబుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది

ఆదివాసీ టీచర్ల మండల కమిటీ ఎన్నిక


నియామకపత్రం అందిస్తున్న బిజ్జా శ్రీనివాస్

పాల్వంచ: ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ పాల్వంచ మండల అధ్యక్షుడిగా సిద్దబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పడిగ మురళీని ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక కొమరంభీం భవన్‌లో జిల్లా అధ్యక్షులు బిజ్జా శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి, మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎన్.సత్యనారాయణ, కలం సత్యనారాయణ, పోలేబోయిన అచ్చయ్య, పూనెం రామకృష్ణ, జవ్వాజి రాంప్రసాద్, పి.రమేష్, ప్రసాద్, కారం గోపాల్, కొర్స చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఈఓ తనిఖీ

కొత్తగూడెంఅర్బన్: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హనుమాన్‌బస్తీలో మండల నోడల్ అధికారి ప్రభుదయాల్ బుధవారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పరిశీలించిన అనంతరం ఎఫ్ఏ, ఎస్ఏఎస్, ఎఫ్ఎల్ఎన్‌ల గురించి వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సకల సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకొనేలా కృషి చేయాలన్నారు. సీఆర్పీలు నగేశ్, అర్జున్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

జూలూరుపాడు: మండలంలోని భోజ్యాతండా గ్రామ పంచాయతీ వెనకతండాలో బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాకారులు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్య లోపంతో ప్రబలే వ్యాధులను పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్య పరిచారు. కార్యక్రమంలో లావుడ్యా సోనీ, కాంపల్లి బాలు, నందు, మూసా, నరేంద్ర, స్నేహ, కుమారి, మీన, తుమ్మల వెంకట్, రాధిక, తార పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న కళాకారులు

సెంట్రల్ కిచెన్ విధానం రద్దు చేయండి..


డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

సింగరేణి (కొత్తగూడెం)/కొత్తగూడెంఅర్బన్: సెంట్రల్ కిచెన్ విధానం రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. విద్యార్థి తరగతితో సంబంధం లేకుండా మెనూ చార్జీలు రూ.25 ఇవ్వాలని, 23 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులను వివిధ కారణాలతో తొలగించకుండా ప్రత్యేక జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 54,200 మంది వంట కార్మికులకు భద్రత కల్పించాలని కోరారు. అనంతరం డీఈఓ వెంకటేశ్వరచారికి వినతిపత్రం అందించారు. ధర్నాలో వేర్పుల మల్లికార్జున్, పుష్పవతి, సత్తెనపల్లి విజయలక్ష్మి, ప్రభావతి, మంగా రమాదేవి, బుజ్జమ్మ, పద్మ, శ్రీదేవి, కాంతమ్మ, చిలకమ్మ, జ్యోతి, అరుణ, జుబేద, కుమారి, విజయ తదితరులు పాల్గొన్నారు.

పాలకులకు చిత్తశుద్ధి లేదు..


ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

ఇల్లెందురూరల్: పాలకుల చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే మహిళలపై లైంగికదాడులు పెచ్చుమీరుతున్నాయని, అందుకు కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన లైంగికదాడే ప్రత్యక్ష నిదర్శనమని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల రమేశ్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సుగుణ అన్నారు. మండలంలోని కొల్లాపురం గ్రామంలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్యను నిరసిస్తూ బుధవారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు. మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నా వాటిని పకడ్బందీగా అమలు చేసే సత్తా పాలకులకు లేదని విమర్శించారు. లైంగికదాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపేందర్, కల్యాణి, మేఘన, పద్మ, లక్ష్మి, సమ్మక్క, అమల, పూజా, ధరణి, సారలమ్మ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యవంతమైన పోరాటాలతోనే ఫలితాలు


మాట్లాడుతున్న ఎస్‌కే సాబీర్‌పాషా

సింగరేణి(కొత్తగూడెం): కమ్యూనిస్టు శ్రేణులు చైతన్యవంతమైన పోరాటాలు నిర్వహిస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా పేర్కొన్నారు. బాబూక్యాంప్‌లోని సీపీఐ కార్యాలయం రజబ్‌అలీ భవన్‌లో బుధవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రతి కార్యకర్త పౌర సమాజంతో మమేకం కావాలని, పార్టీని మరింత విస్తరించే దిశగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కందుల భాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వంగా వెంకట్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాతంగి లింగయ్య, రమణమూర్తి, ఎస్‌కే ఫహీమ్, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన


కొత్తగూడెంఅర్బన్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


జూలూరుపాడు: రాస్తారోకో చేస్తున్న నాయకులు


పాల్వంచ: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

కొత్తగూడెంఅర్బన్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా.. వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. మాల మహానాడు రాష్ట్ర సెక్రెటరీ మధుసూదన్‌రావు నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రావు మాట్లాడుతూ.. వర్గీకరణతో మాలలకు నష్టం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అంతోటి పాల్, కూరపాటి రవీందర్, మేరుగు అనసూర్య, నక్కా సృజన, తుంపురు శివ, నవతన్, గంధం మల్లికార్జున్, గుడివాడ కనకదుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడులో..

జూలూరుపాడు: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర మాల మహానాడు భారత్‌బంద్‌కు పిలుపునివ్వడంతో బుధవారం జూలూరుపాడులో విజయవంతమైంది. మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా ఉన్న వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలను మూసివేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, ప్రధాన రహదారిపై బైఠాయించి, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాల మహనాడు నాయకులు గడిదేశి కాంతయ్య, మందా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణపై పునరాలోచన చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో గిర్దావర్ తిరుపతిరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బుడిపూడి ప్రభాకర్, పోతురాజు రామారావు, ఇల్లంగి తిరుపతిరావు, బడుగు వీరస్వామి, బుడిపూడి ప్రతాప్, మందా కమలాకర్, వేమూరి అనిల్, దినేశ్, సురేశ్, నరేశ్, జగన్నాథం, గోపాలకృష్ణ, సాంబయ్య, లాజర్, గోపయ్య, శ్రీను, మౌళి, యోహాను, రాము, రమేశ్, ప్రదీప్, వెంకటేశ్వర్లు, కమలాకర్ పాల్గొన్నారు.

పాల్వంచలో..

పాల్వంచ: ఎస్సీ వర్గీకరణ విషయంలో ఏకపక్ష తీర్పు వచ్చిందని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు దాసరి నాగేశ్వరరావు, వాసుమల్ల సుందర్‌రావు అన్నారు. బుధవారం వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్‌బంద్‌లో భాగంగా మాల జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో దారా చిరంజీవి, కాల్వ రామారావు, తుంపిరి వీరకుమార్, నామా నవీన్, పుష్పరాజ్, బండి శ్రీను, పుట్టి వెంకటేశ్వర్లు, ప్రభాకర్, శాంతివర్ధన్, కొండల్‌రావు, శ్రీను, భాస్కర్, సుధాకర్, నిక్షిత్, బాలస్వామి, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా బాధితుల కోసం రక్తదానం


శిబిరంలో పాల్గొన్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన కొత్తగూడెంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. తలసేమియా బాధితుల కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని జీఎం శామ్యూల్ సుధాకర్ ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ రజాక్‌తో పాటు పీతాంబరం, బి.రాజేశ్వరరావు, నాయకులు ఆంజనేయులు, అబ్దుల్ బాసిత్, గౌస్, ఆసిఫ్, కరీం, గౌస్, షకీల్, అజీమ్, జల్లి కిరణ్, యాకూబ్, అనీశ్, పాషా, రహీం, శివ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై నిర్మించిన ప్రహరీ కూల్చివేత

పాల్వంచ: రోడ్డును ఆక్రమించి ప్రహరీ నిర్మించడంతో మున్సిపల్ అధికారులు బుధవారం కూల్చివేశారు. పాత పాల్వంచలోని కేటీపీఎస్ ఉద్యోగి పిలే శ్రీనివాస్.. అనుమతులు లేకుండా రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేశారని గుర్తించిన మున్సిపల్ అధికారులు టీపీఓ నవీన్‌కుమార్, పట్టణ ఎస్ఐ రాఘవయ్య ఆధ్వర్యంలో ప్రహరీ కూల్చివేశారు. ఈ విషయమై కమిషనర్ డాకూనాయక్‌ను వివరణ కోరగా గతంలో నోటీసులు ఇచ్చినట్లు సమాచారం ఉందని, అక్రమ నిర్మాణంగా గుర్తించి తొలగించామని చెప్పారు.


ప్రహరీని కూల్చిన అధికారులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎస్. దుర్గారాంప్రసాద్ -9000327175 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183